మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - గోకవరం

ఈ నెల 29న పాలకొల్లులో జరగనున్న రాజమండ్రి డివిజన్ ఎల్ఐసి ఐసిఇడబ్ల్యూ మూడు నాలుగు తరగతుల ఉద్యోగుల 28వ మహాసభను విజయవంతం చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ రాజమండ్రి డివిజన్ గోకవరం బేస్ యూనిట్ పిలుపునిచ్చింది. బుధవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మురళీకృష్ణ, రవీంద్ర మాట్లాడుతూ పాలకొల్లులో జరగబోయే మహాసభలో 500 పైగా యూనియన్ నాయకులు, సభ్యులు భాగస్వాములు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బేస్ యూనిట్ ప్రెసిడెంట్ కె.మురళీకృష్ణ, కార్యదర్శి ఎన్.రవీంద్ర, ఉప కార్యదర్శి రాధాకృష్ణ, ట్రెజరర్ లీలాకృష్ణ, సురేష్, అనూష, పద్మలత పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లపై చర్యలు

- రహదారుల విస్తరణకు ప్రతిపాదనలు
- రూ.29 వేల కోట్లతో డ్రెయిన్ల అభివృద్ధి
- మూడు దశల్లో నిర్మాణాలు
- సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నియమాలు పాటించకుండా నిర్మించిన అక్రమ లేఅవుట్లు నిర్మాణాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. నగర అభివృద్ధి, పుష్కర పనులపై బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎల్ఆర్ఎస్, బిఆర్ఎస్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివియేషన్లతో నిర్మాణాలు చేసినవారు వెంటనే ఎల్ఆర్ఎస్/బిఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలని, లేనిపక్షంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ పరిష్కారానికి విస్తృత రోడ్ల ప్రతిపాదనలు చేయడం జరుగుతుందని, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని రహదారుల విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. బొమ్మూరు-సరస్వతి ఘాట్ వరకు 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి రూ.100 కోట్లు అవసరమని అన్నారు. మధురపూడి - కడియం వయా దివాన్ చెరువు రోడ్డు ప్రతిపాదనలు పరిశీలనలో ఉందన్నారు. మున్సిపాలిటీల్లో 3 దశల్లో డ్రెయిన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, రాష్ట్ర వ్యాప్తంగా డ్రెయిన్ల నిర్మాణానికి మొత్తం రూ.29 వేల కోట్లు అవసరమని, వీటిని మూడు ప్రాధాన్యతలుగా విభజించినట్లు చెప్పారు. అందుకు అనుసరించి కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. మొదటి ప్రాధాన్యత ప్రాంతాలకు రూ.5,000 కోట్లు , రెండో దశకు మరో రూ.5,000 కోట్లు, మూడో దశకు రూ. 19,000 కోట్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. మొదటి దశను మూడు సంవత్సరాల్లో పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. రాజమహేంద్రవరం నగరంలో 180 కిమీ మేర తొలి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా డ్రెయిన్లు నిర్మాణం పనులు ప్రతిపాదించినట్లు తెలిపారు. నగరానికి మొత్తం 862 కిమీ డ్రెయిన్లు అవసరం కాగా, ప్రస్తుతం 527 కిమీ నిర్మాణాలు ఉండగా, అమృత్ ద్వారా 30 కిమీ పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలిన 303 కిమీలో 180 కిమీను తొలి ప్రాధాన్యతగా గుర్తించి రూ.65 నుంచి రూ.75 కోట్లు అంచనా వేసినట్లు మంత్రి వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న 40 టిడిఆర్ బాండ్లను నెల రోజుల్లోగా క్లియర్ చేయాలని, ఇకపై భూసేకరణకు సంబంధించిన బాండ్లను 21 రోజుల్లో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డ్స్‌లో జల్ సంచాయ్-జన్ భాగీదారీ విభాగంలో నాలుగో ర్యాంకు సాధించినందుకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. నగర కమిషనర్ రాహుల్ మీనా అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ వై.మేఘాస్వరూప్, ఎంఎల్ఎలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ, అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, అన్ని విభాగాల హెచ్ఒడిలు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపల్లిలో రైతులకు మెగా చెక్కును అందజేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

అన్నదాత సుఖీభవ చెక్కుల పంపిణీలో మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - యంత్రాంగం

దేవరపల్లి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం మండలంలోని గౌరీపట్నం గ్రామంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ రెండో విడత నిధుల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.3,135 కోట్లను రెండో విడతలో జమ చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా అన్నదాత సుఖీభవ ద్వారా రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.2 వేలు జమయ్యాయని చెప్పారు. త్వరలోనే మూడో విడత జమ చేస్తామని అన్నారు. జిల్లాలో రెండో విడతలో 1,14,991 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.7 వేలు చొప4న రూ.76.99 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, మైక్రో న్యూట్రియంట్స్ సబ్సిడీలు, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ, కాలువల పూడికతీత వంటి అంశాలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వ సమయంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని మంత్రి వివరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడి సాయం రైతులకు నిజమైన బలోపేతమని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి పెట్టాలని సూచించారు. గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ మొత్తం 33,133 మంది రైతులకు నియోజకవర్గంలో అన్నదాతలకు మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. మాధవరావు, ఉద్యాన శాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.భాగ్యవతి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు, మండల టిడిపి అధ్యక్షులు ఆంద్రు అనిల్, సర్పంచ్ అన్నపూర్ణ, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **చాగల్లు** మండలంలోని నేలటూరులో అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలో 14,884 వేల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ నాదెండ్ల శ్రీరామ చౌదరి, ఆర్‌డిఒ రాణిసుస్మిత, తహశీల్దార్ ఎం.మెరకమ్మ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారి కె.గోపాలకృష్ణ, టిడిపి నాయకులు, సొసైటీ అధ్యక్షులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని చివటం రైతు సేవా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ గాలింకి జిన్నాబాబు పాల్గొని మాట్లాడారు. నియోజక వర్గంలో 16287 మంది రైతులకు ఈ సాయాన్ని అందించినట్లు తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షులు ముళ్ళపూడి పాండురంగ లబ్ధిదారుల జాబితాను విడుదల చేశారు. అనం తరం 72వ అఖిలభారత సహకార సంఘాల వార్షికోత్సవంలో భాగంగా పిహెచ్‌సి పరిసర ప్రాంతాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల వెంకట సత్యనారాయణ, రైతులు ఈడుపుగంటి పాండురంగారావు, గన్నమని పుల్లయ్య, ఈడుపుగంటి శ్రీనివాస్, లింగాల అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు. సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది. వ్యవసాయ అధికారి గౌరీదేవి మాట్లాడుతూ మండలంలో 6848 మంది లబ్ధిదారులకు రూ.464.66 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - నల్లజర్ల

వైజ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రకాశరావుపాలెం జడ్‌పి హైస్కూల్లో విద్యార్థులకు బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తణుకు ఎఎస్ఆర్ హోమియో కళాశాల వైద్యులు డాక్టర్ సురేంద్రకుమార్, డాక్టర్ ఎండి.అజారుద్దీన్, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థుల ఆహార అలవాట్లు, జీవనశైలి, వయస్సు, ఎత్తు, బరువు తదితర వివరాలను నమోదు చేశారు. ఆరోగ్యవంతమయిన సమాజాన్ని నిర్మిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వైజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.అరవింద్‌కుమార్ హైస్కూల్ హెచ్‌ఎం వైద్యులకు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.విమల, వైజ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎఎస్.ప్రసాద్. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు యాక్షన్ ప్లాన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రక్తపోటు, మధుమేహం, నోటి, స్థన, గర్భాశయ, గర్భద్వార క్యాన్సర్లు వంటి అసంక్రమిత వ్యాధులపై దృష్టి సారించే కమ్యూనిటీ ఆధారిత విధానమే ఈ వినూత్న కార్యక్రమం అని అన్నారు. సమాజంలో ఉన్న ఆరోగ్య సమస్యలను గ్రూప్ మీటింగ్‌ల ద్వారా గుర్తించి, ప్రమాదక్ర కారకాలను అర్థం చేసుకుని, స్వయంగా పరిష్కార వ్యూహాలను రూపొందించుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.శ్రీదేవి, జిల్లా ప్రజా ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ శ్రీవల్లి, జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ హరిచంద్రప్రసాద్,ాతర అధికారులు పాల్గొన్నారు.

సీనియర్ సభ్యులను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఆన్‌లైన్‌లో పారదర్శక సేవలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆన్‌లైన్ సేవలతో సొసైటీ సభ్యులకు మరింత పారదర్శకమైన సేవలు పొందే అవకాశం ఉంటుందని జిల్లా సహకార అధికారి ముళ్ళపూడి వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలోని పాలంగి సొసైటీలో అధ్యక్షులు కాకర్ల నరసన్ననాని అధ్యక్షతన 72వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అందించే సేవలపై ప్రతి ఒక్క సభ్యునికి అవగాహన ఉండాలన్నారు. సభ్యులు చెల్లించే ప్రతి రూపాయికి రసీదును తీసుకోవాలని సూచించారు. తద్వారా సొసైటీలో పారదర్శకత ఏర్పడుతుందన్నారు. వచ్చే ఏడాది ఏప్రియల్ నుంచి సొసైటీల్లో అన్ని రకాల సేవలు, చెల్లింపులు, డిజిటలైజేషన్ ద్వారా కంప్యూటరీకరిస్తున్నామన్నారు. కేరళలో హాస్పిటల్స్ సైతం కో-ఆపరేటివ్ సెక్టార్లలో ఉంటాయన్నారు. సభ్యులకు, డిపాజిటదారులకు సొసైటీపై నమ్మకం కలిగించే బాధ్యత ప్రెసిడెంట్లు, సెక్రటరీలదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు, అధిక డిపాజిట్లు కలిగి ఉన్న సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, అయ్యప్ప, వారోత్సవాల ఇన్‌ఛార్జ్ ఆదిమూలం వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం సిటీ ఆర్ట్స్ కళాశాలలో రాణి లక్ష్మీబాయి, ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె, వైస్ ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సెల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్, హిస్టరీ హెచ్‌ఒడి డాక్టర్ బి.అంజనీకుమారి, ఇంగ్లీష్ హెచ్‌ఒడి డాక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ భవాని, పి.తులసి కుమారి, పి.వరప్రసాద్, డి.రాజు, విద్యార్థులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** పైడిమెట్ట ఎంపిబిపి పాఠశాలలో ఇందిరా గాంధీ జయంతిని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **నిడదవోలు** ఇందిరా గాంధీ జయంతిని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నియోజవర్గ ఇన్‌ఛార్జ్ మేడవరపు భద్రందొర ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, ఎస్‌టి సెల్ జిల్లా ఛైర్మన్ బండి అభిషేక్రుడు, భావన రమేష్, షేక్ బషీర్, కాకి కిషోర్, వంగూరి వెంకన్న, పెంచేటి ధరణిపతి, మహమ్మద్ అన్వర్ ఖాన్, కళ్లెం ఆనందరావు, శ్రీను పాల్గొన్నారు. **గోపాలపురం** స్థానిక పెద్దగూడెంలో ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాసరి కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శతాధిక వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - కడియం

నివాళి అర్పిస్తున్న మహిళలు

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదు తరాలకు పురుళ్ళు పోసిన కంపశెట్టి మాచరమ్మ(110) వయోభారం భారంతో బుధవారం మృతి చెందారు. మండలంలోని మాధవరాయుడుపాలెంలో కనీసం రోడ్లు, రవాణా సౌకర్యాలు లేని రోజుల్లో ఆమె సామన్య మధ్య తరగతి, నిరుపేద కుటుంబాల్లో గర్భిణులకు నడుచుకుంటూ వెళ్లి పురుడు పోసింది. ఎంతోమంది తల్లుల బిడ్డలకు ప్రాణదాతగా నిలిచింది. ఆమె అందించిన సేవలు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని గ్రామస్తులు కొనియాడారు. నాడు ఆమె చేసిన సేవలను ఆమె మృతితో మూడు, నాలుగు తరాల వారు గుర్తుచేసుకుని, చివరిసారి నివాళులల్పించారు. ఆమె మృతి పట్ల మాజీ ఎంపిపి అన్నందేవుల విజయ నివాళులర్పించారు.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - గోకవరం

సభలో సమస్యలపై మాట్లాడుతున్న ఎంపిటిసి సత్యవతి

సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిపి సుంకర శ్రీవల్లి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎం.గోవింద్ మండలంలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి కోటా సత్యవతి గుమ్మళ్లదొడ్డి గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో దోమలు, ఈగలు పెరిగిపోయాయని, తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంపిడిఒ మాట్లాడుతూ దోమల నివారణకు హెల్త్, పంచాయతీ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం 2025-26 సవరణ బడ్జెట్‌ను ఎంపిడిఒ ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గోకాడ చిట్టిబాబు, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

23న అనపర్తిలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతరులు

ఈ నెల 23న అనపర్తిలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 23వ తేదీన 'వికాస' అధ్వర్యంలో సుమారు 33 ఎంఎన్‌సి కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నమన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. టెక్నికల్ నాన్ టెక్నికల్, ఐటి, ఫార్మా, హెల్త్ కేర్, బ్యాంకింగ్ వంటి వివిధ రకాల విభాగాల్లో సుమారు 1,200 ఉద్యోగాలు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ నవంబర్ 23వ తేదీ ఆదివారం అనపర్తిలోని 'ఎస్ఆర్ జడ్‌పి హైస్కూల్‌కు సర్టిఫికేట్ జెరాక్స్‌లతో హాజరు కావాలని వికాస పీడీ కె.లచ్చారావు కోరారు.

ఉత్సాహంగా వన మహోత్సవం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, నిడదవోలు

స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాల ఆవరణలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్ పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నిడదవోలు పట్టణ రజక జనసేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. పిల్లలు, మహిళలు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మీసాల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఐ.నంగాలు, కార్యదర్శి వి.సత్తిబాబు, జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్, మార్కండేయులు, తదితరులు పాల్గొన్నారు.

పూడిక తీయాలంటూ ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి - చాగల్లు

పంట బోదుల్లో పూడికను తీయించాలని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు కోరారు. బుధవారం నెలటూరు సీతారామ కల్యాణ మండపంలో జరిగిన పిఎం కిషన్ సమావేశంలో ఎంఎల్ఎను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. పంట కాల్వలో గుర్రపు డెక్క తొలగించాలని, పుంత రోడ్లు సర్వే చేయించి రోడ్లు వేయించాలని, మురుగు కాలవలు పూడికను తీయించాలని కోరారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో కెఎల్ఎన్ హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రాంను బుద్ధ యోగా, జన కల్యాణ్ భారతి ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆహారమే ఔషధం, పరిశుభ్రత ఆరోగ్యం, ఆరోగ్యమే మహాభాగ్యం అనే అంశాలపై అవగాహన కల్పించారు. రోజువారీ జీవితంలో సానుకూల మార్పులు తీసుకురావడానికి ఈ అవగాహన దోహదపడుతుందని జన కళ్యాణ్ భారతి నిర్వాహకులు కోడూరి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధి యోగా నిర్వాహకులు ఆర్‌పి.దేవవాణి, కూటమి నాయకులు ఎపిఆర్ చౌదరి, రాపాక వెంకటలక్ష్మీ, దాసరి సుబ్బారావు, గూడపాటి జయరామ్, మట్టాడి వెంకటరమణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



తల్లిని మించిన దైవం లేదు

సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మంత్రిని సత్కరిస్తున్న కరస్పాండెంట్ శ్యామ్‌సుందర్ తదితరులు

తల్లికి మించిన దైవం లేదని, తల్లికి ఇచ్చిన మాటతో పుట్టపర్తి నుంచి ప్రారంభించిన సేవా కార్యక్రమాలను ప్రపంచమంతా విస్తరించిన మహనీయుడు సత్య సాయిబాబా అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరంలోని శ్రీ సత్య సాయి గురుకులంలో బుధవారం మహిళా దినోత్సవం, మాతృ పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఆయన సత్యసాయిబాబా చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా చూపిన ప్రేమ, సేవ నేటి సమాజానికి ఆదర్శవంతంగా నిలిచాయన్నారు. సత్య సాయి గురుకులంలో నైతికవిలువలతో కూడిన విద్యను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. దక్షిణమండల డిఎస్‌పి భవ్య కిషోర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పెద్దలను గౌరవించే సంస్కృతిని పిల్లలకు నేర్పించాలని తల్లులకు సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్‌కు కరస్పాండెంట్ ఎ.శ్యామ్‌సుందర్ శాలువా కప్పి సత్కరించారు. బాబా చిత్రపటనం, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తల్లులకు పాదపూజ నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.గుర్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశా సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ రామచంద్ర, ఇతరులు

21, 22 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ఈ నెల 21, 22 తేదీల్లో ఆర్ట్స్ కళాశాల కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో 'జీవనాధార పర్యావరణం కోసం ప్రతిఘటనాత్మక ఆవిష్కరణలు' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర తెలిపారు. బుధవారం కళాశాలలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎస్‌టి-ఎస్ఇఆర్‌బి-ఎఎన్ఆర్ఎఫ్ మద్దతుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బయో ఆధారిత ఆవిష్కరణలు, గ్రీన్ గవర్నెన్స్ ద్వారా స్థిరమైన పర్యావరణ మార్పును తీసుకురావడానికి ప్రపంచ ఆలోచనాపరులను ఒకచోటకు ఈ సదస్సు చేర్చనుందన్నారు. ఈ సదస్సులో ఉత్తమ పేపర్‌కి అవార్డులు, నగదు బహుమతులు, ఉత్తమ మౌఖిక, పోస్టర్ ప్రెజెంటేషన్‌లకు సర్టిఫికేట్‌లు అందచేస్తామన్నారు. దేశంలోని అనేక విశ్వవిద్యాలయాల పరిశోధన సంస్థల నుంచి ప్రఖ్యాత శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం కన్వీనర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వి.శ్రీధర్, డాక్టర్ తేజస్విని పాల్గొన్నారు.

సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మాదిగల విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఎపి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యనిర్వాహక కార్యదర్శి చెట్టే సుజన్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కాల్దారిలో కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, నవీన్, సత్యనారాయణ, ఠాగూర్, బద్రి పాల్గొన్నారు.

పెంటపల్లిలో 'కోటి సంతకాల సేకరణ'

ప్రజాశక్తి - గోకవరం

వైసిపి ఆధ్వర్యంలో మండలంలోని పెంటపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు పాల్గొని మాట్లాడారు. వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తొట్ట సత్యనారాయణ, అప్పలరాజు, ఎంపిటిసి రామకృష్ణ, రత్నరాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

140 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని వీరవల్లి టోల్ ప్లాజా వద్ద 140 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిఐ రాంబాబుకు వచ్చిన ముందస్తు సమాచారంతో బుధవారం టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో బొలెరో వాహనంలో ఫ్రూట్స్ ట్రేల మాటున రహస్యంగా దాచిపెట్టిన సుమారు 140 కేజీల గంజాయిని గుర్తించారు. ఈ గంజాయిని పాడేరు అటవీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని తెలిపారు. డ్రైవర్‌ను విచారిస్తున్నట్లు తెలిపారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

అదనపు కట్నం కోసం భర్త, అత్తింటివారు వేధిస్తున్నారంటూ కాటవరం గ్రామానికి చెందిన కోసూరు లక్ష్మీప్రసన్న పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. 2020లో చాగల్లు మండలం చాగల్లు గ్రామానికి కోసూరి జగదీష్‌తో తనకు వివాహమైందని పేర్కొంది. కొంత కాలం కాపురం సజావుగానే జరిగిందని తెలిపింది. ఇటీవల తన భర్త జగదీష్, అత్త అమ్మాణి కలిసి అదరపు కట్నం తీసుకురావాలంటూ వేధింపులకు గురి చేస్తున్నారని లక్ష్మీ ప్రసన్న ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

గుండెపోటుతో యాత్రికురాలి మృతి

ప్రజాశక్తి - కాట్రేనికోన

కుండలేశ్వరం గ్రామంలో పార్వతీ సమేత కుండలేశ్వర స్వామి ఆలయం వద్ద అపశృతి చోటుచేసుకుంది. కార్తీక మాసం కావడంతో విశాఖపట్నం నుంచి ఆలయ దర్శనానికి వచ్చిన బొట్టా నిర్మల(67) గుండెపోటుకు గురై మరణించింది. నిర్మల స్వామివారిని దర్శించుకుని, అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయం బయట కూర్చుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆమె ఆకస్మికంగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలింది. వెంటనే అక్కడున్న యాత్రికులు, వైద్య సిబ్బంది సపర్యలు చేసినా ఫలితం లేకపోయింది.

పేకాడుతున్న ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - యానాం

పేకాట శిబిరంపై యానాం పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. స్థానిక న్యూ జైల్ స్ట్రీట్ భాగ్యలక్ష్మి రైస్ మిల్లులోని ఒక షెడ్డులో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ పుణీత్ రాజ్ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.12,500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ-2 కట్టా సుబ్బరాజు తెలిపారు.

సిఎం రిలీఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురానికి చెందిన పుప్పాల దేవికి రూ.30,520 సిఎం సహాయ నిధి నుంచి చెక్కును పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు చల్లా బుజ్జి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు పాలకుర్తి శ్రీను బాబు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బీమా

ప్రజాశక్తి-గండేపల్లి

మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఎస్‌బిఐ ఇన్స్యూరెన్స్‌ను అందజేసినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపారు. తుని రీజినల్ మేనేజర్ ప్రసాదరావు మాట్లాడుతూ మురారి గ్రామానికి చెందిన పాకలపాటి సత్యవతి ఏప్రిల్‌లో గండేపల్లి ఎస్‌బిఐలో ఎకౌంటు ఓపెన్ చేశారు. ఎకౌంటుతోపాటు రూ.500 బీమా చెల్లించారు. జూన్ 11న రోడ్డు ప్రమాదంలో ఆమె మృతి చెందడంతో రూ.10 లక్షల బీమా చెక్‌ను, సత్యవతి భర్త వీరబాబుకు బ్యాంక్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ సేల్స్ మేనేజర్ రాజశేఖర్, క్లస్టర్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస్, గండేపల్లి మేనేజర్ సురేఖ, పాల్గొన్నారు.

వేగంగా సాగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు

వేగంగా షాపింగ్ కాంప్లెక్స్ పనులు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం పంచాయతీ సహకారంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక పంపా వంతెన అవతల సుమారు రూ.కోటి వ్యయంతో మినీ ఆటోనగర్, చేపల మార్కెట్‌కు ఉపయోగపడేలా 60 షాపులతో కూడిన కాంప్లెక్స్ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. దీనికి సంబంధించి బుధవారం సర్పంచ్, వార్డు సభ్యులు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో షాపుల సముదాయానికి స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ సముదాయం పూర్తయితే పంచాయతీకి ఆదాయ వనరులు పెరగడంతోపాటు ప్రస్తుతం గ్రామంలో పెద్ద రావి చెట్టు సెంటర్ వద్ద ఉన్న చేపల మార్కెట్ తో ప్రతినిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ అంతరాయానికి విముక్తి కలుగుతుందని సర్పంచ్ ఎస్ కుమార్ రాజా తెలిపారు.

వైద్యుల సూచన మేరకే వాడాలి

ప్రజాశక్తి-కాకినాడ

యాంటీబయోటిక్ ను వైద్యుల సూచన మేరకే వాడాలని కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి సూచించారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో యాంటీ మైక్రోబియాల్ రెసిస్టెంట్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా బుధవారం హాస్పిటల్ ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీకి జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి నేతృత్వం వహించారు. ఎమ్మార్ పెరుగుతున్న నేపథ్యంలో యాంటీబయాటిక్స్‌ను జాగ్రత్తగా, వైద్యుల సలహా మేరకు మాత్రమే వాడాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ కోమల, మైక్రోబయాలజీ హెచ్ఒడి డాక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

యానాం వార్తలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్ రాజు, చీకట్ల రామకృష్ణ

కాంగ్రెస్ పార్టీకి పలువురి రాజీనామా

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీరును నిరశిస్తూ యానాంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ములకపాటి ప్రసాద్ రాజు, చీకట్ల రామకష్ణ తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల యానాం బ్లాక్ కాంగ్రెస్ కమిటీని వేశారని, తమను అసలు సంప్రదించలేదని తెలిపారు.కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని, పార్టీలో పనిచేసే సీనియర్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో యానాంలో ఇంటింటా ప్రచారం చేసి పార్టీకి ఏడు వేలకు పైగా ఓట్లు రావడానికి కృషి చేసినా విలువ లేదన్నారు. కర్నీడి సత్యనారాయణ, గిడ్ల బాలయోగి, మెల్లం వెంకటేశ్వరరావు, బండారు పల్లం రాజు పార్టీకి రాజీనామా చేశారు.

ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరాగాంధీకి నివాళి

ప్రజాశక్తి - యానాం

రాణి ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరాగాంధీ జయంతి బుధవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ వద్ద ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహానికి, జిప్‌మెర్ ఆసుపత్రి సమీపంలో యానాం బైపాస్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహాలకు ఆర్ఎఒ అంకిత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అద్దంకి మల్లికార్జున రావు, ఎస్పి వరదరాజన్, ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముగ్గు వేస్తున్న యువతి

మహిళలకు, విద్యార్థులకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించనున్న ప్రపంచ మత్స్యకారులు దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు విద్యార్థులకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలు బుధవారం నిర్వహించారు. ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొని మత్స్యకారుల జీవన విధానంపై రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. మ్యూజికల్ చైర్ పోటీల్లోనూ పోటీపడి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమంగా నిలిచినవారికి శుక్రవారం వేడుకల్లో బహుమతులు అందజేస్తామని అసిస్టెంట్ డైరెక్టర్ దడాల గొంతియ్య తెలిపారు.

100 పడకల అనుమతులపై ఆధారాలు ఎక్కడ?

మాజీ ఎంఎల్ఎను నిలదీసిన మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి 100 పడకల అనుమతులపై ఉన్న ఆధారాలు ఎక్కడని మంత్రి కందుల దుర్గేష్ నిలదీశారు. బుధవారం నిడదవోలులోని రోటరీ ఆడిటోరియంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిడదవోలు ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా చేసే విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాలపై వివరణనిచ్చారు. కొందరు అజ్ఞానులు తాము గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. నిజంగా మీరు పూర్తి స్థాయి అనుమతులు తీసుకొస్తే సంబంధిత పత్రాలను చూపించాలని మంత్రి దుర్గేష్ డిమాండ్ చేశారు. ప్రజలకున్న అనుమానాలు తీర్చడానికి ప్రజలకు అర్థమయ్యేలా చెప్పేందుకు ఏ వేదికపై అయినా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా కలిసి ఉమ్మడి వేదికపై చర్చిద్దామని స్పష్టం చేశారు. నిడదవోలులో మిడిమిడి జ్ఞానంతో మాట్లాడే నాయకులు ఎక్కువయ్యారని సెటైర్ వేశారు. ఒక హాస్పిటల్‌ను అప్ గ్రేడ్ చేయాలంటే అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్స్‌తో పాటు ఫైనాన్స్ శాంక్షన్స్ రావాల్సి ఉంటుందన్నారు. కేవలం పరిపాలన అనుమతులు మాత్రమే వస్తే సరిపోదని, ఆర్థిక అనుమతులు కూడా రావాలని స్పష్టం చేశారు. అంతే తప్ప ఒక రాయి వేసి బిల్డింగ్ కట్టేశాం వంద పడకలుగా మార్చేశామని ప్రజలను మభ్య పెట్టడం సరికాదని మండిపడ్డారు. నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేయాలంటే బిల్డింగ్ నిర్మాణం చేయడంతో పాటు బెడ్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని, వాటితో పాటు హెచ్ఆర్ పాలసీలో హెచ్ఆర్ ఎక్స్పెండేచర్ మంజూరు అవ్వాల్సి ఉంటుందన్నారు. ఇటీవల మాజీ ఎంఎల్ఎ తాను కొత్తగా ఎంఎల్ఎను అయ్యాయని మాట్లాడిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ తాను విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉన్నానన్న విషయం మీకు తెలిసి కూడా ఇష్టానుసారం మాట్లాడడం సరికాదన్నారు. ఆయన 2019లో ఎంఎల్ఎ అయ్యేనాటికే తాను 2007లో ఎంఎల్‌సినన్నా విషయం మర్చిపోయినట్లున్నారన్నారు. అజ్ఞానంగా మాట్లాడొద్దని మాజీ ఎంఎల్ఎ జి.శ్రీనివాసులు నాయుడుకు మంత్రి దుర్గేష్ హితవు పలికారు.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లాలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు గ్రంథాలయాల ఆవస్యకతను వివరించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

చాగల్లు మండలంలోని చంద్రవరం శాఖ గ్రంథాలయంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జన్మది నోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 సిహెచ్. సుభాకర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వ్యాసరచన పోటీల విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఎంపియుపి పాఠశాల హెచ్ఎం జి.శ్రీరామచంద్రమూర్తి, గ్రంథ పాలకుడు కె.సుమన్‌కుమార్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నిడదవోలు** స్థానిక శాఖా గ్రంథాలయంలో మహిళా దినోత్సవం, మహిళా సాధికారతపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు శతక పద్యాలు పోటీ నిర్వహించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా సుంకవల్లి ఉషారాణి, పొన్నా కృష్ణబాబు, సానెపు వెంకటసుబ్బారావు, గ్రంథాలయాధికారి గద్దె శ్రీనివాసరావు వ్యవహరించారు. **తాళ్లపూడి** స్థానిక శాఖ గ్రంథాలయంలో మహిళా సాధికారిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగ్గులు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఉన్నత పాఠశాల పీడీ ధనలక్ష్మి, శ్రీ విజేత స్కూల్ అసిస్టెంట్ కరుణశ్రీ, గ్రంథ పాలకుడు నరేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ముప్పవరంలో రీసర్వే పనులు

చాగల్లు : మండలంలోని ఎస్.ముప్పవరం గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ కె.సూర్యారావు బుధవారం పరిశీలించారు. గ్రామస్థాయిలో వ్యవసాయ భూములు సర్వే ప్రక్రియ రోవర్ సహాయంతో ఎలా జరుగుతుందో క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు.రీ సర్వే పూర్తియిన వెంటనే రికార్డులను తయారు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డిఎస్ఎల్ఒ బి.లక్ష్మీనారాయణ, తహశీల్దార్ మెరికమ్మ పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

రాజమహేంద్రవరం రూరల్ : రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం తొర్రేడు సొసైటీ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చురుకుగా పర్యవేక్షణ చేస్తోందన్నారు. రూరల్ మండలంలో 1,456 మంది రైతులకు రూ. 96 లక్షలు, కడియం మండలంలోని 3,846 మంది రైతుల ఖాతాలకు రూ. 296 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఒ ఆర్మ్‌స్ట్రాంగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

వాహనదారులకు ఇబ్బంది లేకుండా మార్పు చేసిన లైన్

వాహనాలకు ఇబ్బంది లేకుండా చర్యలు
ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - గోపాలపురం

విద్యుత్ స్తంభాలతో ప్రయాణికులకు, వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ డిఇఇ వి. రవిశంకర్ తెలిపారు. 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు' శీర్షికన బుధవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రజల ఇబ్బందులను వెలుగులోకి తెచ్చింది. దీంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరిచర్లగూడెం నుంచి సంజీవపురం వరకు వేసిన కొత్త లైనుతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్డు వైపు నుంచి అవతలి వైపునకు మార్చినట్లు తెలిపారు.

వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగి పిఎసిఎస్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ శిబిరాన్ని జిల్లా సహకార అధికారి ముళ్ళపూడి వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ కాకర్ల నాని మాట్లాడుతూ సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం అల్పాహారం, పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేసి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సోడిశెటి తేజశివకుమార్, రత్న కమల్‌నాయుడు పుప్పాల, కడలి అయ్యప్పలకు సొసైటీ సిఇఒ పి.విష్ణుమూర్తి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలులో చేయూత సంస్థ నిరుపేద కుటుంబానికి సాయం అందించింది. చేయూత సంస్థ వ్యవస్థాపకులు రవికుమార్ వికలాంగ నిరుపేద కుటుంబానికి రూ.10 వేలు, నిత్యావసరాలు అందజేశారు. కుటుంబంలో చిన్నారి విద్యా బాధ్యత తీసుకున్నారు. మండలం భవిత కేంద్రానికి స్పీచ్ ట్రైనర్ మిషన్ అందజేశారు. ఇటీవల ప్రసవ సమయంలో తల్లిని కోల్పోయిన చిన్నారికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఓదూరి కిషోర్, జనసేన పార్టీ సభ్యులు అల్లం దొరబాబు, జయసూర్య హేచరిస్ అధినేత మురళీ మోహన్, గాజుల గోవింద్, లోకరెడ్డి స్వామి, పోసిన రవి పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో కేంద్ర మంత్రి సతీమణి పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం కేంద్ర పరిశ్రమలు ఉక్కు, శాఖ మంత్రివర్యులు భూపతిరాజు సతీమణి వెంకటేశ్వరీదేవి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కంటే జగదీష్ మోహనరావు (బాబు) పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం

దేవరపల్లి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధిపై సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి కెవికె.దుర్గారావు పాల్గొని మాట్లాడారు. గ్రామాల పరిశుభ్రత, పచ్చదనం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణం పాలెం కార్యదర్శి పి.హరీష్‌బాబు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ, ఇతర అధికారులు పాల్గొన్నారు. **చాగల్లు** మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామాలభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. **గోపాలపురం** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ జి. రాజమనోహర్ గ్రామాల్లో పారిశుధ్య సమస్యను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు. పరిష్కరించాలని, వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి కెఎం.మంగ తాయారు, తదితరులు పాల్గొన్నారు. **కొవ్వూరు** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమంలో ఎంపిపి కాకర్ల నాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బొంత వెంకట లక్ష్మి, ఎంపిడిఒ టిబివి.రమణ, సర్పంచులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

తాళ్లపూడి : మహిళలంతా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం వాణిధరరావు అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఆహార ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలకు రూ.లక్ష నుంచి రూ.పది లక్షల వరకూ ప్రభుత్వం సబ్సిడి రుణాలు అందించే అవకాశం ఉందని అన్నారు. కుటీర పరిశ్రమల స్థాపన వీటికి సంబంధించిన విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మంగాయమ్మ, పరిశ్రమల ప్రతినిధి సూర్యప్రకాష్, డిఆర్‌పి రాజశేఖర్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న చల్లా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

అనారోగ్యంతో బాధపడుతున్న వారి పట్ల ఆర్యాపురం బ్యాంక్ ఛైర్మన్ చల్లా శంకర్రావు మానవత్వాన్ని చాటుకున్నారు. ధవళేశ్వరంకి చెందిన బెగడ .మార్త, పిట్టల ముత్యాలరావు అనారోగ్య కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు బ్యాంక్ డైరెక్టర్ యర్రమోతు ధర్మరాజు ఛైర్మన్ చల్లా శంకర్రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించిన ఆయన వారికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యర్రమోతు. ధర్మరాజు, కప్పల సూర్యప్రకాష్, పిల్లి శ్యామ్ కుమార్, బుడ్డిగ రవి కొండలరావు, ముదిగి శ్రీనివాసరావు, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

Lost Passport

Iam **Muthabathula Jyothi,** W/o Nagaraju, Residing at D.No.1-96, NANDAMPUDI (V) Ambajipeta Mandal, I was Lost my Pasport in the Travelling from House to Xerox Center Pasport No. **X0674491**, I Request you the my Passport

Muthabathula Jyothi
W/o Nagaraju, Residing at D.No.1-96, NANDAMPUDI (V)
Ambajipeta Mandal,
Dr. B.R.A. Konaseema Dist. A.P.
Cell: 8897798604

మహారాజశ్రీ తుని అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.170/2019

గంజవరపు పద్మారావు ...పిటీషనరు/వాది
మరియు
కోరుమిల్లి శ్రీను @ రమణ ...రెస్పాండెంటు/ ప్రతివాది

To
కోరుమిల్లి శ్రీను @ రమణ S/o నాగులు, వ.51 సం.లు., హిందు, ధోబి, D.No.1-192, పాత కొట్టాం, కోటనందూరు మండలం, తుని కోర్టు లిమిట్స్.

పై నెంబరు దావాలో మీరు రెస్పాండెంటు/ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు నోటీసులు పంపినప్పటికిన్ని మీరు కావాలని తీసుకొనియుండలేదు. కావున మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట తేది.**28-11-2025** వ తేదీన ఉదయం **10.30**లకు హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

ఇట్లు
శ్రీయాళ్ళ బదరీ నారాయణ మూర్తి
అడ్వకేట్,
తేదీ : 17/11/2025 తుని

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA(MACT)
M.V.O.P.No.2/2024

Between:-
Smt.Rotta Dalamma and Others ...**Petitioners**
And
Edurumilli Lokesh & Others ...**Respondents**

To.
R1. Edurumilli Lokesh S/o. (Late) Balaji swami, (Rider of the Vihicle) aged 17years, Parlopeta, Kakinada.
R2. Kona Haribabu S/o. Chinna Verikanna, (Owner of the Vehicle) R/o. 4-72/1, Venugopala Swami Temple, Alluri Sitaramaraju Statue, Kajuluru Mandal.

పై నెంబరు పిటిషన్‌లో 1వ మరియు 2వ రెస్పాండెంట్సు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.04-12-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

రమణమ్మ లా ఛాంబర్స్ & ఛార్టీస్
గొరుసు రాజకిర్తి
అడ్వకేట్, కాకినాడ
సెల్.9703869199

దస్తావేజులు పడిపోయినవి

జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన పైల నాగమణి భర్త దేవుడు అను నాకు జె.కొత్తూరు పంచాయితీ పరిదిలోని రెవెన్యు పరిధి తిరుపతిరాజుపేటలోని సర్వేనెంబరు 36/2c లో 1.00సెంట్లు భూమికి సంబంధించి దస్తావేజు నంబర్ 910/1986 తేదీ 05-05-1986 కలిగిన ఒరిజినల్ దస్తావేజులు తీసుకుని 17-11-2025న రాజపూడి నుండి జగ్గంపేట జిరాక్స్ షాపుకు వెళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరికియుండలేదు. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పైల నాగమణి భర్త లోవరాజు
రాజపూడి జగ్గంపేట మండలం
సెల్.8978268722

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సన్నిధికి
IANo.441/2024, ASNo.59/2018

Between:-
పెనుమాల అనన్య గీత ...**పిటిషనరు/అప్పిలెంటు**
మరియు
పెనుమాల కోటేశ్వరరావు వగైరాలు ...రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు

R4. పెనుమాల రవితేజ S/o. ప్రసన్నకుమార్, హిందువు, ఉద్యోగం, వయస్సు.23సం॥లు, డోర్‌నెం.2-107, A,B నగర్, బండార్లంక, అమలాపురంమండలం, Dr.B.R.A.కోనసీమజిల్లా.
R5. పెనుమాల నీరజ్ S/o. ప్రసన్నకుమార్, వయస్సు 20సం॥లు, -do- -do-

ఈ నెంబరులో 4,5,రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం శ్రీ కోర్టు వారు ద్వారాను,పోస్టల్ ద్వారాను పలు పర్యాయములు పంపించగా అమలు జరగనందున సదరు 4,5 రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం **ది.03-12-2025** తేదిని శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం **గం॥10.30ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

అడపా వెంకట సత్యప్రసాద్
అమలాపురం అడ్వకేట్, అమలాపురం
ది.18-11-2025 సెల్.9666776789

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OP.No.330/2024

Between:-
సరెళ్ళ రాజశేఖర్ ...**పిటిషనర్**
మరియు
సరెళ్ళ(చోడే) సాయిలక్ష్మి @ షెబా మరియు ఒకరు ...**రెస్పాండెంట్స్**

To.
R1. సరెళ్ళ(చోడే) సాయిలక్ష్మి @ షెబా W/o. రాజశేఖర్ R/o.D/o.చోడే బాస్కర్ రావు, ఉండ్రాజవరం, గ్రామం మరియు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది.28-11-2025**వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **గం॥10.30ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 28-11-2025
(శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం)

శ్రీ నందెపు చిన వెంకటేశ్వరరావు
శ్రీ కుంచే శ్రీనివాసరావు
అమలాపురం అడ్వకేట్స్, అమలాపురం
ది.19-11-2025 సెల్.9885464893

Before The VIII Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 531 / 2024

1. Bandi Jayalakshmi
2. Bandi Sreenija - Claimants
Versus
Sagi Veera Venkata Satya Subramanya Varma - Respondent

Notice

To,
Sagi Veera Venkata Satya Subramanya Varma, S/o **Sagi P.V.S.S.** Owner of the Car bearing No. AP-05-DB-9999, Resident of 9-1622, Prathipadu, Prathipadu Mandal, East Godavari, Kakinada.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే12-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేనాటి చంద్రశేఖర రెడ్డి, బి.ఎ., బి.ఎల్., క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

ప్రజాశక్తి - నల్లజర్ల

ఈ నెల 30వ తేదీ వరకూ లెప్రసీ కేస్ డిటెక్షన్ కేంపైన్‌ను నిర్వహిస్తున్నట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ టి.గంగాధరరావు తెలిపారు. బుధవారం గంటావారిగూడెంలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్త, మరొక పురుష కార్యకర్తతో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యులందరికీ శరీరంపై స్పర్శ జ్ఞానం లేని మచ్చల గురించి, మొఖంలో- కళ్ళు, చెవులు, కనుబొమలు, చేతులు - తిమ్మిర్లు, వేళ్ళు వంకరపోవడం, పట్టులేకపోవడం, కాళ్ళు- తిమ్మిర్లు, పాదాలకి స్పర్శ లేకపోవడం, చెప్పులు సరిగ్గా వేసుకోలేకపోవడం వంటి లక్షణాలను కనుగొంటే అట్టివారిని లెప్రసీ అనుమానితులుగా గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of Civil Judge (Senior Division) Prl. Senior Civil Judge, Eluru, Eluru Dist.
O.S.126/2018

Between:
Vegunta Satya Vani (Died) and Others ...Plaintiffs
And
Kanniganti Vishnu Priya Devi etc ...Defendants

పై నెంబరు దావా గ్రంథంలో పార్టీషను దావాలో 8వ ప్రతివాదియైన మిక్కిలినేని శ్రీనివాస చక్రవర్తి S/o.Late లక్ష్మణరావు, డోరునెం.9-12-31, Flat F3, Vasista Enclave, Amarwades Gardens, Ramanayyapeta, Sarapavaram Junction, Kakinada, E.G.Dist. అనువార్కి తమ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం అనేక పర్యాయములు సమన్లు పంపియున్నను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున 8వ ప్రతివాది సదరు దావాలో కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పేపరు ద్వారా సమన్లు చేయుటకు ఆర్డరు వేసినారు. కావున ది.4-12-25వ తేది ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కాని ప్లీడరు గారి ద్వారా కాని హాజరుకాగలరు. లేనియెడల దావా గ్రంథంలో మీ పరోక్షమందు విచారించబడును.

వై.నిర్మలా దేవి
ఏలూరు వాది తరపు అడ్వకేట్,
తేది.10-11-25 ఏలూరు.

IN THE COURT OF THE II SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT:: HYDERABAD
O.S.No. 249 of 2021

Between:
M/s.Sree Jayajothi Cements Private Limited ...**Plaintiff.**
AND
M/s. Sri Lakshmi Narasimha Infra's & anr. ...**Defendants.**

To
1. M/s. Sri Lakshmi Narasimha Infra's, Rep. by its Managing Partner Mr.P.Srinivasa Raju,
2. Mr.P.Srinivasa Raju S/o not known to Plaintiff, Managing Partner of M/s.Sri Lakshmi Narasimha Infra's, Both at: 4-73, Madhura Nagar, Kakinada, East Godavari District, Andhra Pradesh-533004 ...**Defendants.**

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of the suit amount and the matter stands posted to 12-12-2025 for your appearance. You are, therefore hereby directed to appear before this Hon'ble Court on the above date either in person or through your Counsel at 10:30 A.M and take necessary stand, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON"BLE COURT//

P. KISHORE KUMAR
P.SRINIVASA KUMARI
Advocates
Flat No.202, Suseela Sadan, Anandnagar Colony, Khairatabad, Hyderabad-500004.
Cell No: 9440040799

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
IPNo.24/2025

Between:-
దంగేటి శ్రీ కృష్ణ ...**పిటీషనరు**
మరియు
గూటం సత్యనారాయణ అండ్ అదర్స్ ...**రెస్పాండెంట్లు**

టు.
1. గూటం సత్యనారాయణ తండ్రి తాతారావు, డోర్‌నెం.2-63, బీరవారి పేట, మొగళ్ళమూరు విలేజ్, అల్లవరం మండలం
2. గూటం మంగాదేవి తండ్రి పోతుల కిరణ్ కుమార్, డోర్‌నెం.2-63,మొగళ్ళమూరు విలేజ్, అల్లవరం మండలం.

ది.01-08-2025 సం॥తేదిన 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు పేర వ్రాయించిన పిటిషను షెడ్యూలు క్రయ దస్తావేజు Annul అని, 1వ రెస్పాండెంటుని ఇన్‌సాల్వెంటుగా ప్రకటించమని కోరుచు, పిటిషను షెడ్యూలు ఆస్తికి రిసివర్‌ని నియమించి ఛార్జి చేయవలసినదిగాను పిటిషనరు అండర్ సెక్షన్ 9(2) మరియు 10(3) ఆఫ్ ప్రొవిన్సియల్ ఇన్‌సాల్వెన్సి యాక్టు క్రింద పైన తెలిపిన వారి కోర్టులో పిటిషను దాఖలు చేసినారు. **ది.01-12-2025** తేదీన ఉదయం **గం॥10.30 ని॥లకు** రెస్పాండెంట్లు కోర్టులో హాజరు అయి ఆక్షేపణలున్న యెడల తెలియపరచు కొనవలెను. యితరులు ఎవరికైనను అభ్యంతరములున్న ఎడల హాజరు అయి తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా) అల్లవరం సబ్‌రిజిస్ట్రరీ, అల్లవరం మండలం దేవగుప్తం గ్రామం జి.పల్లం భూమి రి.స.నెం.732 పూరా య.14-78 సెంట్లు ఉత్తరం వైపు 0-42 1/2 సెంట్లు హద్దులు
తూర్పు:- నామన నాగేశ్వరరావు భూమి
దక్షిణం:- పంటకాల్వ ఇరిగేషన్ కెనాల్
పడమర:- యీ నెంబరు భూమి
ఉత్తరం:- బీర సావిత్రి భూమి

నల్లా ప్రభాకర్
నల్లా సురేష్
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాదులు
ది.17-11-2025 అమలాపురం